www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 14 మే 2024 8 పేజీలు

వైఎస్ఆర్

అన్నమయ్య

అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు పోలింగ్ బూత్‌లో బారులు తీరిన ఓటర్లు

భాకరాపురం పోలింగ్ బూత్‌లో ఓటేసిన వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి

ఇడుపులపాయలోని మల్లెమ్మపల్లె పోలింగ్ బూత్‌లో ఓటేసిన వైఎస్.షర్మిల

సార్వత్రిక పోరు ప్రశాంతం

వైఎస్ఆర్‌లో 72.85, అన్నమయ్యలో 76.25 శాతం

ఖాజీపేట, రాజంపేటల్లో ఘర్షణలు

పలు అసెంబ్లీ నియోజకవర్గాల్లో స్వల్ప వివాదాలు

మాజీ ఎమ్మెల్సీ 'బత్యాల' వాహనంపై రాళ్లదాడి

టిడిపి, వైసిపి మధ్య వాగ్వాదాలు

సార్వత్రిక ఎన్నికల పోలింగ్ చెదురుమదురు ఘటనలు మినహా ప్రశాంతంగా ముగిసింది. ఎన్నికల కమిషన్ ఆదేశాల నేపథ్యంలో కడప, అన్నమయ్య జిల్లా అధికార యంత్రాంగం సోమవారం ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పకడ్బందీ బందోస్తు మధ్య పోలింగ్ నిర్వహించింది. కడప, మైదుకూరు, పులివెందుల, రాయచోటి, రైల్వేకోడూరు నియోజకవర్గ కేంద్రాల పరిధిలో మధ్య స్వల్ప వాగ్వివాదాలు చోటు చేసుకున్నాయి. పోలీసులు జోక్యం చేసుకోవడంతో వివాదాలు సద్దుమణిగాయి. పెగనలూరు మండలం కొండూరు పోలింగ్ కేంద్రంలో మాజీ ఎమ్మెల్సీ బత్యాల వాహనంపై రాళ్ల దాడులతో కారు అద్దాల ధ్వంసం కావడం, పోలీసులు జోక్యం చేసుకోవడంతో ఘర్షణ వాతావరణం సద్దుమణిగింది. అక్కడక్కడా స్వల్ప ఘర్షణలు మినహా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముగియడం ఉపశమనం కలిగించింది.

2లో

ఓటేస్తున్న వైఎస్ఆర్ జిల్లా కలెక్టర్ విజయ్‌రామరాజు

ఓటేసిన అన్నమయ్య జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

కమలాపురం నియోజకవర్గంలో రాత్రి 7.50 గంటలకు బారులు తీరిన ఓటర్లు

ముద్దనూరులో నడవలేని వృద్ధుడిని పోలింగ్ బూత్‌కు మోసుకొస్తున్న సహాయకుడు

పీలేరులో ఓటు హక్కు వినియోగించుకున్న 100 ఏళ్ల పుట్ట లక్ష్మమ్మ, 90 సంవత్సరాల రాజమ్మ

ఓటేస్తున్న వైఎస్ఆర్ జిల్లా ఎస్‌పి సిద్ధార్థ్‌కౌశల్

చాపాడు : గాయపడిన టిడిపి ఏజెంట్ వినోద్

ఖాజీపేట : తీవ్రంగా గాయపడిన టిడిపి కార్యకర్త

లక్కిరెడ్డిపల్లె : ధ్వంసమైన ద్విచక్రవాహనాలు

పుల్లంపేట : గాయపడిన జనసేన నేత గంగిరెడ్డి

సార్వత్రిక పోరు ప్రశాంతం

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల్లో ప్రశాంతంగా ముగిసింది. కడప, రాజంపేట పార్లమెంట్ సహా 13 అసెంబ్లీ స్థానాల బరిలో 32 మంది పార్లమెంట్, 180 ఎమ్మెల్యే అభ్యర్థులు నిలిచారు. కడపలో 14 మంది ఎంపీ, 110 మంది ఎంఎల్ఎ, అన్నమయ్య జిల్లాలో 18 మంది పార్లమెంట్, 70 మంది ఎమ్మెల్యే అభ్యర్థులు బరిలో నిలిచిన సంగతి తెలిసిందే. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో కడప, అన్నమయ్య అధికార యంత్రాంగాలు 3,104 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశాయి. కడప జిల్లాలో 2,035 పోలింగ్ కేంద్రాలను, అన్నమయ్య జిల్లాలో 1604 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. కడప, అన్నమయ్య జిల్లాల్లో పలు చోట్ల ఇవిఎంలు మొరాయించిన నేపథ్యంలో పలు పోలింగ్ కేంద్రాల్లో పెద్దఎత్తున ఓటర్లు బారులు తీరి ఓటుహక్కును వినియోగించుకున్నారు.

పెరిగిన పోలింగ్

జిల్లాలో ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు పోలింగ్ జోరుగా నడిచింది. మధ్యాహ్నం భోజన విరామం మినహా పోలింగ్ ఊపందుకుంది. కడప జిల్లాలో పోలింగ్ ముగిసే సమయానికి 72.85 శాతం, అన్నమయ్య జిల్లాలో 76,25 శాతం పోలింగ్ నమోదైంది. కడప, అన్నమయ్య జిల్లాల్లోని పోలింగ్ కేంద్రాల్లో అధికార, ప్రతిపక్ష పార్టీల నేతలు ఓటింగ్ పోలరైజేషన్ వ్యూహాన్ని పకడ్బందీగా అమలు చేశారు. ఫలితంగానే మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు వేగం ఊపందుకుంది. తంబళ్లపల్లి, మదనపల్లి, రైల్వేకోడూరు, రాజంపేట నియోజకవర్గాలకు చెందిన కొన్ని పోలింగ్ కేం ద్రా ల్లో ఇవిఎంలు మొరాయించడంతో గంటపాటు ఆలస్యంగా పోలింగ్ ప్రార ంభమైంది. ఫలితంగా కాస్త పలు పోలింగ్ కేంద్రాల ముందు ఓటర్లు బారులు దీరడం కనిపించింది.

వైసిపి శ్రేణుల బరితెగింపు

రైల్వేకోడూరు నియోజకవర్గం పెనగలూరు సమీపంలోని కొండూరు పోలింగ్ కేంద్రం వద్ద గుమికూడటాన్ని ప్రస్తావించిన మాజీ ఎమ్మెల్సీ బత్యాలపై వైసిపి రాళ్ల దాడులకు పాల్పడింది. మాజీ ఎమ్మెల్సీ కారు అద్దాలను ధ్వంసం చేసింది. పోలీసులు జోక్యం చేసుకోవడంతో పరిస్థితి సద్దుమణిగింది. మైదుకూరు నియోజకవర్గం ఖాజీపేట మండలం పుల్లూరులో ఘర్షణ, అధికార వైసిపి నాయకులు టిడిపి కార్య కర్త తలపగలగొట్టడంతో ఆస్పత్రి పాలయ్యారు. జాండ్లవరంలో టిడిపి కార్యకర్తలు వైసిపి ఏజెంట్లను బెదిరించడం, ఎస్పీ, పోలీసుల జోక్యం చేసుకోవడంతో పరిస్థితి సద్దుమణిగింది. చాపాడు మండలం చిన్నగురవలూరులో టిడిపి ఏజెంట్లపై వైసిపి కార్యకర్తలు దాడి చేశారు. జమ్మలమడుగు నియోజకవర్గం పి.బొమ్మేపల్లి, పొన్నతోట, పెద్దముడియం మండలం చిదిపిరాళ్లదిన్నె స్వల్ప ఘటనలు చోటుచేసుకున్నాయి. పులివెందుల నియోజకవర్గం వేముల మండలం మబ్బుచింతల పల్లిలో వైసిపి, టిటిపి కార్యకర్తలు పరస్పరం రాళ్ల దువ్వుకున్న ఘటన చోటుచేసుకుంది.

దాడులు, దౌర్జన్యాలు

రైల్వేకోడూరు నియోజకవర్గం కొండూరు పోలింగ్‌బూత్‌లో మాజీ ఎమ్మెల్సీ బత్యాలపై రాళ్లదాడి, కారు అద్దాలు ధ్వంసం చేశారు. పోలింగ్ బూత్ ఆవరణంతోపాటు రహదారిలో పెద్ద ఎత్తున గుమిగూడి ఉండడాన్ని ప్రశ్నించడంతో ఘటన చోటుచేసుకుంది. కొండూరు బూత్‌పై వైసిపి ఆధి పత్యం కొనసాగినట్లు తెలుస్తోంది. పోలీసుల ప్రవేశం చేయడంతో అక్కడి నుంచి ఎమ్మెల్సీ బత్యాలను పంపించేశారు. పుల్లంపేట మండలం మల్లెంవారిపల్లి, దళవాయిపల్లిల్లో టిడిపి, వైసిపి కార్యకర్తల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. రాయచోటి నియోజకవర్గ పరిధిలోని ఎస్ఎన్‌కాలనీ పోలింగ్ బూత్‌లో ఉద్రిక్తత నెలకొంది. వైసిపి, టిడిపి కార్యకర్తల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. పోలీసుల జోక్యంతో సద్దు మణిగింది. లక్కిరెడ్డిపల్లి మండలం చౌటపల్లి పోలింగ్ కేంద్రం వద్ద వైసిపి, టిడిపి కార్యకర్తల మధ్య ఉద్రిక్తత చోటుచేసుకుంది. నక్కలపల్లి పోలింగ్ కేంద్రంలో ఉద్రిక్తత నెలకొంది. టిడిపి చేసిన కర్రలదాడిలో వైసిపి కార్య కర్తలకు గాయాలు కావ డం గమనార్హం. మదనపల్లి పోలింగ్ కేంద్రం 36 నెంబర్‌లో టిడిపి, వైసిపి కార్యకర్తల మధ్య తోపులాట, మదనపల్లి పట్టణం లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల పోలింగ్ కేంద్రంలో వైసిపి కార్యకర్తల దాడి, పోలీసుల రంగ ప్రవేశం చేయడంతో సద్దుమణిగింది. మదనపల్లి రవీంద్రనాథ్‌ఠాగూర్ స్కూల్ పోలింగ్ కేంద్రంలో టిడిపి, వైసిపి నాయకుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. పీలేరు పరిధిలోని కలకడ పోలింగ్ బూత్‌లో ఓ ఎంపిపి హల్‌చల్ నేపథ్యం ఉద్రిక్తభరిత వాతావరణం నెలకొంది. రాజంపేట పరిధిలోని సీతారామపురం, కొండ్లోపల్లి, చమనవారిపల్లిలో వైసిపి, టిడిపి కార్యకర్తల మధ్య స్వల్ప వాగ్వివాదం.

ఇవిఎంల మొరాయింపు

జిల్లాలో పలుచోట్ల ఇవిఎంలు మొరాయించాయి. రైల్వేకోడూరు పరిధిలోని పుల్లంపేట మండలం దళవాయిపల్లిలో ఇవిఎంలను కొందరు పగుల కొట్టడం కలకలం రేపింది. తంబళ్లపల్లి నియోజకవర్గం బి.కొత్తకోట, మదనపల్లి రాయలసీమ స్కూల్, మదనపల్లి, కడప జిల్లాలోని మైలవరం మండలంనార్జంపల్లి, పొన్నతోట, ప్రొద్దుటూరు పరిధిలోని అమృత నగర్ పోలింగ్ కేంద్రంలో ఇవిఎంల మొరాయింపు గంటపాటు ఆలస్యంగా పోలింగ్ ప్రారంభమైంది.

కలసపాడులో బారులు తీరిన ఓటర్లు

ఘర్షణల మధ్య పోలింగ్

ఉమ్మడి వైఎస్ఆర్ జిల్లాలో సోమవారం నిర్వహించిన పోలింగ్‌లో స్వల్ప సంఘటనలు చోటు చేసుకున్నాయి. ముఖ్యంగా రైల్వేకోడూరు నియోజకవర్గం పుల్లంపేట మండలం దలవాయిలో, మైదుకూరు నియోజకవర్గంలో చాపాడు మండలం చిన్న గురవలూరులో, ఖాజీపేట, జమ్మలమడుగు, రాయచోటి నియోజకరవ్గంలోని లక్కిరెడ్డిపల్లె మండలం చౌటపల్లెలో వైసిపి, టిడిపి ఏజెంట్లు, నాయకుల మధ్య దాడులు చోటు చేసుకున్నాయి. పోలీసులు రంగ ప్రవేశం పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

- ప్రజాశక్తి-యంత్రాంగం

రైల్వేకోడూరు: ఎంపిడిఒ కార్యాలయం వద్ద గుమ్మిగూడిన కార్యకర్తలను చెదరగొడుతున్న పోలీసులు

పుల్లంపేట : దాడిలో గాయపడిన టిడిపి ఏజెంట్ సుబాష్

రైల్వేకోడూరులో ఏజెంట్ కిడ్నాప్

లక్కిరెడ్డిపల్లెలో మండలం చౌటపల్లెలో,చాపాడు మండలం చిన్నగురవలూరులో టిడిపి ఏజెంట్లపై వైసిపి నాయకుల దాడి

జమ్మలమడుగులో ఉద్రిక్తత, వైసిపి, బిజెపి నాయకుల వాహనాలు ధ్వంసం, మోహరించిన పోలీసులు

చాపాడు : దాడిలో గాయపడిన నరసింహులు

అన్నమయ్య జిల్లాలో...

అన్నమయ్య జిల్లాలో పలు చోట్ల స్వల్ప సంఘటనలు చోటు చేసుకున్నాయి. రైల్వేకోడూరు నియోజకవర్గంలోని దలవాయిలో జనసేన ఏజెంట్ రాజారెడ్డిని వైసిపి నాయకులు కిడ్నాప్ చేయడంతో పోలింగ్ ఆగిపోయింది. ఈ క్రమంలో ఇవిఎంలు ధ్వంసం చేశారు. 11 గంటలకు తిరిగి పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. అదే నియోజకవర్గంలోని పుల్లంపేట మండలం మల్లెవారిపల్లెలో టిడిపి కార్యకర్తలను వైసిపి నాయకులు చితకబాదారు. గాయపడిన జడ రాంప్రసాద్‌ను చికిత్స నిమిత్తం రాజంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఇదే మండలంలోని పాపక్కగారిపల్లెలో టిడిపి ఏజెంట్లను వైసిపి నాయకులు బయటకు లాగేశారు. టిడిపి ఏజెంట్ సుభాష్‌పై వైసిపి నాయకులు దాడి చేసి గాయపర్చారు.

రైల్వేకోడూరు నియోజకవర్గం పెనగలూరు మండలం కొండూరు పోలింగ్ బూత్‌లో మాజీ ఎమ్మెల్సీ బత్యాలపై రాళ్లదాడి, కారు అద్దాలు ధ్వంసం చేశారు. పోలింగ్‌బూత్ ఆవరణంతోపాటు రహదారిలో పెద్దఎత్తున గుమిగూడి ఉండడాన్ని ప్రశ్నించడంతో ఘటన చోటు చేసుకుంది. కొండూరు బూత్‌పై వైసిపి ఆధిపత్యం కొనసాగినట్లు తెలుస్తోంది. పోలీసుల రంగప్రవేశం చేయడంతో అక్కడి నుంచి ఎమ్మెల్సీ బత్యాలను పంపించేశారు. నక్కలపల్లి పోలింగ్ కేంద్రంలో ఉద్రిక్తత నెలకొంది. టిడిపి చేసిన కర్రల దాడిలో వైసిపి కార్యకర్తలకు గాయాలు కావడం గమనార్హం.

రాయచోటి నియోజకవర్గంలోని లక్కిరెడ్డిపల్లె మండలం చౌటపల్లెలో టిడిపి ఏజెంట్లపై వైసిపి నాయకులు రాళ్ల దాడి చేయడంతోఉద్రిక్తత నెలకొంది. టిడిపికి చెందిన ఎనిమిది ద్విచక్రవాహనాలను ధ్వంసం చేశారు. జనరల్ ఏజెంట్ వాహనాన్ని పగలగొట్టారు.

మదనపల్లి పోలింగ్ కేంద్రం 36 నెంబర్‌లో టిడిపి, వైసిపి కార్యకర్తల మధ్య తోపులాట, మదనపల్లి పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల పోలింగ్ కేంద్రంలో వైసిపి కార్యకర్తల దాడి, పోలీసుల రంగప్రవేశం చేయడంతో సద్దుమణిగింది.

తంబళ్లపల్లి నియోజకవర్గం బి.కొత్తకోట పోలింగ్ కేంద్రం, మదనపల్లి నియోజకవర్గ కేంద్రంలోని రాయలసీమ స్కూల్ పోలిం గ్‌బూత్‌లో ఇవిఎంల మొరాయింపు. గంటపాటు ఆలస్యంగా పోలింగ్ ప్రారంభమైంది. పీలేరు నియోజకవర్గం కలకడ పోలింగ్‌బూత్‌లో ఎంపిపి హల్‌చల్ నేపథ్యంలో ఉద్రిక్తభరిత వాతావరణం నెలకొంది.

రాజంపేట నియోజకవర్గం సీతారామపురం, కొండ్లోపల్లి, చమన వారిపల్లిలో వైసిపి, టిడిపి కార్యకర్తల మధ్య స్వల్ప వాగ్వి వాదం.

వైఎస్ఆర్ జిల్లాలో....

రాళ్ల దాడిలో ధ్వంసమైన కారు అద్దాలు

వైఎస్ఆర్ జిల్లాలో పలు చోట్ల స్వల్ప సంఘటనలు చోటు చేసుకున్నాయి. మైదుకూరు నియోజకవర్గంలోని చాపాడు మండలం చిన్నగుల వలూరులో టిడిపి ఏజెంట్లపై వైసిపి నాయకులు దాడి చేశారు. ఉగ్ర నరసింహ, వినోద్‌లను తీవ్ర గాయాలయ్యాయి. నరసింహను మెరుగైన చికిత్స కోసం కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అదే నియోజకవర్గంలోని జాండ్లవరంలో టిడిపి కార్యకర్తలు వైసిపి ఏజెంట్లను బెదిరించడం, ఎస్పీ, పోలీసులు రంగప్రవేశం చేయడంతో సద్దుమణిగింది. ఖాజీపేట మండలం పుల్లూరులో టిడిపి వర్గీయులపై వైసిపి నాయకులు దాడి చేయడంతో కార్యకర్త గూడెం చెన్నయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. తలకు గాయమై రక్తస్రావం కావడంతో చెన్నయ్యను హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. వైసిపి నాయకుడు నాగేశ్వరరెడ్డి దాడి చేసినట్లు బాధితులు తెలిపారు. జమ్మలమడుగు నియోజకవర్గ కేంద్రం పరిధిలోని పి.బొమ్మేపల్లి, పొన్నతోట, పెద్దముడియం మండలం చిదిపి రాళ్లదిన్నె స్వల్ప ఘటనలు, మైలవరం మండలం నార్జంపల్లి, పొన్నతోటల గ్రామాల్లో ఇవిఎంల మొరాయింపు, ప్రొద్దుటూరు నియో జకవర్గం అమృ తనగర్ పోలింగ్ కేంద్రంలో ఇవిఎం మొరాయింపు గంటపాటు ఆలస్యంగా పోలింగ్ ప్రారంభం. పోలింగ్ ముగిసిన తర్వాత వైసిపి, బిజెపి నాయకులు రాళ్లు రివ్వుకున్నారు. పులివెందుల నియోజకవర్గం వేముల మండలం మబ్బుచింతలపల్లిలో వైసిపి, టిటిపి కార్యకర్తలు పరస్పరం రాళ్ల దువ్వుకున్న ఘటన చోటుచేసుకుంది.

పోలింగ్ ప్రక్రియను పరిశీలించిన కమిషనర్

ప్రజాశక్తి - కడప అర్బన్

కార్పొరేషన్ కమిషనర్ జి.సూర్య సాయి ప్రవీణ్ చంద్ 2024 సర్వత్రిక ఎన్నికలకు సంబంధించి పలు పోలింగ్ బూత్‌లను సోమవారం సందర్శించారు. ఎర్రబడి, సాయి పేట స్కూల్, రూక వారి పల్లి, పాత కడప, గౌస్ నగర్ స్కూల్, నిర్మల ఇంగ్లీష్ మీడియం స్కూల్, బ్లైండ్ స్కూల్‌లో పోలింగ్ ప్రక్రియలను పరిశీలించారు. పోలింగ్ వేగవంతంగా కొనసాగేలా చర్యలు చేపట్టాలని పిఒలకు, అధికారులకు సూచనలను ఇచ్చారు. పోలింగ్ సిబ్బందికి తాగునీరు, జ్యూస్ లేదా మజ్జిగ ఏర్పాటు చేయాలని బిఎల్ఒను ఆదేశించారు. ఓటు వేయటకు వచ్చిన ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఓటింగ్ ప్రక్రియను కొనసాగించాలన్నారు. పోలింగ్ స్టేషన్‌లో పిఒ అధికారులతో మాట్లాడుతూ పిడిఎంఎస్ ఎప్పటికప్పుడూ అప్డేట్ చేస్తూ ఉండాలని పేర్కొన్నారు. ఎక్కువ సేపు క్యూ లైన్‌లో ప్రజలను ఉండకుండా త్వరగా ఓటింగ్ చేయించే విధంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రజలు సమన్వయం పాటిస్తూ వారి ఓటు హక్కుని కచ్చితంగా వినియోగించుకోవాలని సూచించారు.

ఎన్నికల సిబ్బందికి సూచనలిస్తున్న కమిషనర్

ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

ప్రమాదంలో గాయపడిన మహిళ

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

ఇద్దరు మహిళలకు గాయాలు

ప్రజాశక్తి-బి.కొత్తకోట

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన సోమవారం మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలు..పెద్దతిప్పసముద్రం మండలం బూర్లపల్లె నుంచి పవన్(19) అనే యువకుడు ద్విచక్రవాహనంలో తన చిన్న మ్మను తీసుకొని బి.కొత్తకోటకు వస్తుండగా జనపువారిపల్లి క్రాస్ వద్ద బైక్‌ను లగేజీ ఆటో ఢీకొట్టినట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో హర్ష తీవ్రంగా గాయపడ్డారని .స్థానికులు హుటా హుటిన యువకుడిని స్థానిక సిహెచ్ కేంద్రా నికి తీసుకురాగా చికిత్స పొందుతూ మృతి చెందాడని చెప్పారు. ప్రమాదంలో మరో ఇద్దరు మహిళలకు తీవ్రగాయాలయ్యాయని పేర్కొ న్నారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

స్వల్ప ఘర్షణలు మినహా.. పోలింగ్ ప్రశాంతం

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

రైల్వేకోడూరు నియోజకవర్గంలో చెదురు మదురు సంఘటనల మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు అధిక సంఖ్యలో బారులు తీరారు పట్టణంలోని 82, 83 పోలింగ్ కేంద్రాల వద్ద మహిళలు పురుషులు అధిక సంఖ్యలో ఓటు వేసేందుకు చేరుకున్నారు. కోడూరు మండలం రాఘవరాజుపురం 54వ పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లు అధిక సంఖ్యలో బారులు తీరారు.ఎండ వేడి అధికంగా ఉన్న కారణంగా ఓటర్లు ఉదయాన్నే పోలింగ్ కేంద్రాలకు చేరుకోవడంతో భారీ క్యూ లైన్ ఏర్పాటు చేశారు. పట్టణంలోని హెచ్ఎంఎం ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రం వద్ద సాయం త్రం 5గంటల సమయంలో ఎంపిడిఒ కార్యాల యం వద్ద వైసిపి కార్యకర్తలు అధిక సంఖ్యలో ఉండడంతో రిగ్గింగ్ చేస్తారేనే అనుమానంతో కూటమి నాయకులు మాజీ ఎమ్మెల్సీ భత్యాల అనుచరులతో కలిసి ఎంపిడిఒ కార్యాలయం ఆవరణలోకి రాగానే కాసేపు ఇరు వర్గాల మధ్య వాదోపవాదాలు ఘర్షణ వాతావరణం నెలకొంది చెప్పులు విసురుకున్నారు. పోలీసులు చాకచక్యంగా ఇరువురిని వారిం చడంతో గొడవ సద్దుమణిగింది. తిమ్మిశెట్టి పల్లె పోలింగ్ కేంద్రం వద్ద ఎమ్మెల్యే కొరముట్ల వెళ్లడంతో ఇరు వర్గాల మధ్య తోపులాట చోటు చేసుకుంది. ఉదయం 9 గంటలకు 10.31శాతం పోలింగ్ నమోదు కాగా 11 గంటలకు 25.59 శాతం, మధ్యాహ్నం ఒంటి గంటకు 41.3శాతం, మధ్యాహ్నం మూడు గంటలకు 54.33శాతం, సాయంకాలం 5 గంటలకు 67శాతం పోలింగ్ నమోదయింది. **ములకలచెరువు**:తంబళ్లపల్లె నియోజకవర్గంలో సోమవారం అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఎన్నికలు సజావుగా ఎన్నికలు జరగడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ములకలచెరువు మండలం, కదిరినాథునికోట, కాలువపల్లి, పీటీఎం మండ లంలోని 124పోలింగ్ కేంద్రం, బి.కొత కోటలోని నగర పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు పోలింగ్ కేంద్రంలో ఇవిఎంలు మొరాయించడంతో పోలింగ్ ఆలస్యంగా జరిగింది. 6గంటల వరకు 72.34శాతం నియోజకవర్గంలో పోలింగ్ నమోదైంది.

నిమ్మనపల్లి: వెంగంవారిపల్లి వద్ద ఓటు వేయడానికి బారులు ఓటర్లు

ప్రజాశక్తి-కలికిరి

మండలంలో సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు. అక్కడక్కడ ఇవిఎంలో పనిచేయకపోవడంతో ఓటింగ్ సరళి ఆలస్య మావడంతో మధ్యాహ్నం వరకు నత్తనడకన నడిచింది. తర్వాత మధ్యాహ్నం నుండి ఓటింగ్ శాతం వేగం పెంచుకుంది. మండలంలోని 14 పంచాయతీల్లో 80శాతంపై చదువుకు ఓటు నమోదు అయినట్లు అధికారులు తెలి పారు. తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఏకంగా కువైట్ నుంచి గుట్టపాలెం వచ్చి అందరిని ఆశ్చర్యపరిచారు. గుట్టపాలెం కస్పాకి చెందిన వల్లి సాహెబ్ కుమారుడు షరీఫ్ ఉద్దీన్ పొట్టకూటి కోసం కువైట్‌కి వెళ్లాడు. సార్వత్రిక ఎన్నికల్లో తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడానికి లక్షలు ఖర్చు పెట్టుకుని ఏకంగా కువైట్ నుంచి గుట్టపాలెం వచ్చాడు. టిడిపిపై అభిమానం పైన ఓటు వేయడానికి కువైట్ నుంచి వచ్చానని, ఓటు వేసినందుకు ఆనందం వ్యక్తం చేశారు. **చిన్నమండెం:** మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఉదయం 7 గంటలకే పోలింగ్‌ను ప్రారంభించారు. మహిళలు భారీ ఎత్తున తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. మండల పరిధిలోని దాదాపుగా అన్ని పోలింగ్ కేంద్రాలలో సాయంత్రం 6 గంటలకు పోలింగ్ ముగిసింది. దేవగుడిపల్లి, కలిబండ ,కేశపురం, గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలలో సాయంత్రం 6 గంటల తర్వాత కూడా క్యూ లైన్‌లో ఓటర్లు ఓటుహక్కు వినియోగించుకునేందకు బారులు తీరారు.

68శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు.

సజావుగా పోలింగ్

నిమ్మనపల్లె : నిమ్మనపల్లి మండలంలో సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా కొనసాగాయి. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రక్రియ మొదలవగా సాయంత్రం 6.30 లకు కూడా ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్‌లో బారులు తీరి ఓటు వేయడానికి నిరీక్ష స్తున్నారు. పోలింగ్ అధికారులు, సెక్టోరియల్ అధి కారులు, ఎస్ఐ లోకేష్ రెడ్డి పోలింగ్ ప్రక్రియను సజావిగా జరపడానికి పటిష్టమైన చర్యలు తీసుకున్నారు. ఉదయం పోలింగ్ ప్రక్రియ మొదలవగానే కొండ య్యగారిపల్లె పోలింగ్ కేంద్రంలో ఇవిఎంలు పనిచేయక మోరాయిం చాయి. మండలంలో మొత్తం ఓటర్లు 26069 మంది ఉండగా సాయంత్రం ఐదు గంటలకు 18167 (69.69) శాతం ఓట్లు పోలైనట్లు అధికారులు తెలిపారు.పురుషులు 8862, మహి ళలు 9305 మంది ఓటర్లు ఓటు వేశారు. పోలింగ్ లో మహిళా ఓటర్లు అధికంగా పాల్గొన్నారు. సాయంత్రం 6 గంటలు దాటిన క్యూలైన్లో ఓటర్లు బారులు తీరే ఉన్నారు.

మొదటిసారి ఓటు హక్కు వినియోగించుకున్న యువత

రాజంపేట అర్బన్ : పట్టణ పరిధిలోని గంగిరెడ్డి పాలెంకు చెందిన యువత మొట్టమొదటిసారి ఓటు హక్కు వినియోగించు కున్నా రు. వివిధ ప్రాంతాలలో విద్యనభ్యసిస్తున్న గంగిరెడ్డి పాలెంకు చెందిన అస్మిత, ప్రమిత, సందీప్, కార్తీక్, ప్రకాష్, రుక్కు, పండు, కిషోర్ పోలింగ్ బూత్ 161 బలిజపల్లెలో మొద టిసారి ఓటు హక్కును ఉత్సాహంగా వినియోగించుకున్నారు. ప్రజా ప్రతినిధుల ఎన్నికల ప్రక్రియలో తాము కూడా భాగ స్వామ్యమై, మొదటిసారి ఓటు హక్కు విని యోగిం చుక న్నందుకు తమకు ఆనందాన్నిచ్చిందని ఈ సందర్భంగా వారుతెలిపారు.

వాల్మీకిపురం: మండల వ్యాప్తంగా 49 పోలింగ్ కేంద్రాల్లో ప్రశాంతంగా పోలింగ్ జరిగింది. ఉదయం 6 గంటల నుంచే పోలింగ్ ప్రారంభం కావడంతో ఓటర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. మండలంలో 49 పోలింగ్ కేంద్రాలు, 490 మంది సిబ్బందిని ఏర్పాటు చేశారు. ఎక్కడా అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

ఓటు హక్కు వినియోగించుకున్న 'చింతల'

సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి చింతల రామచంద్రారెడ్డి, సతీమణి నీరజ మండలంలోని జర్రావారిపల్లెలో ఓటు హక్కు వినియోగం చుకున్నారు.

రాజంపేట అర్బన్ : రాజంపేట మండల వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు చెదురు ముదురు ఘటనలు మినహాయించి ఎన్నికలు ప్రశాంతగా జరిగాయి. ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ కేంద్రాల వద్ద జనాలు బారులు తీరారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని ఎన్నికల అధికారులు ఓటర్లకు చలువ పందిళ్లతో పాటు మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేశారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా డిఎస్‌పి వివిఎన్‌కె.చైతన్య ఆధ్వర్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే మేడా మల్లికార్జు రెడ్డి ఎలాగడ్డ 134-ఎ పోలింగ్ కేంద్రంలో కుటుంబ సమేతంగా ఓటు హక్కు వినియోగించు కున్నారు. వైసిపి అసెంబ్లీ అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి, ఎపిఐఐసి డైరెక్టర్ తంబెళ్ల వేణుగోపాల్‌రెడ్డి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కొండ్లోపల్లె, సీతారా మపురం, శవన వారి పల్లెల్లో స్వల్ప ఘర్షణలు చోటు చేసు కున్నప్పటికీ ఉద్రిక్త పరిస్థితులకు వెళ్లకుండా ఎప్పటికప్పుడు పోలీ సులు, అధికారులు సమన్వయంతో వివాదం సద్దుమణిగి ఎన్ని కలు ప్రశాంతంగా, సజావుగా సాగాయి. నారపురెడ్డిపల్లిలో టిడిపి, వైసిపి వర్గీయులకు మధ్య జరిగిన కర్రల దాడిలో ఇరు వర్గాల వారు గాయపడి రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. దీనిపై పోలీసులు ఇరు వర్గాల వారిపై కేసును నమోదు చేశారు. పోలింగ్ ముగిసే సమయానికి 125 రాజం పేట నియోజకవర్గంలో 70.30 శాతం పోలింగ్ నమోదైందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి మోహన్ కృష్ణ తెలిపారు.

ఓటు హక్కు వినియోగించుకున్న అభ్యర్థులు

రైల్వేకోడూరు: రైల్వే కోడూరు నియోజకవర్గంలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఉన్న ప్రధాన పార్టీల అభ్యర్థులు వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. వైసిపి అభ్యర్థి కొరముట్ల శ్రీనివాసులు ఆయన స్వగ్రామమైన రెడ్డివారిపల్లెలో ఓటు హక్కును వినియోగించుకున్నారు,. కూటమి జనసేన అభ్యర్థి ఆరవ శ్రీధర్ ముక్కావారిపల్లెలో, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గోసాల దేవి పుల్లంపేట మండలంలో ఓటు హక్కును వినియో గించుకున్నారు.



కలికిరి: ఓటు కోసం కువైట్ నుంచి.. వీల్ చైర్‌పై పోలింగ్ కేంద్రానికి వృద్ధురాలు

రాజంపేట : మొదటిసారిగా ఓటు వేసి యువత

పీలేరు : ఓటు వేసేందుకు బారులు తీరిన మహిళలు

పీలేరులో 77.81 శాతం పోలింగ్

ప్రజాశక్తి-పీలేరు

పీలేరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఒకటి, రెండు సంఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. పీలేరులో 73.64 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. నియోజకవర్గ ఆర్ఒ, జాయింట్ కలెక్టర్ ఫర్హాన్ అహ్మద్‌ఖాన్ పర్యవేక్షణలో సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా సోమవారం నియోజకవర్గంలోని 281 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోడానికి ఉదయం 7 గంటల నుంచే బారు లు తీరారు. పీలేరు అసెంబ్లీ నియోజకవర్గాన్ని సమస్యాత్మక నియో జక వర్గంగా గుర్తించిన ఎన్నికల సంఘం ప్రతి పోలింగ్ స్టేషన్‌లోనూ వెబ్ క్యాంలను ఏర్పాటు చేయించింది. ఎలాంటి అల్లర్లకు అవకాశం ఇవ్వకుండా వివిధ పోలీసు బలగాలతో గట్టి బందోబస్తు ఏర్పాటు చేసింది. పోలింగ్ ప్రారంభంలో మందకోడిగా సాగినా మధ్యాహ్నం నుంచి వేగాన్ని పుంజు కుంది. ఉదయం 9 గంటల వరకు కేవలం 11.50 శాతం ఓట్లు మాత్రమే నమోదయ్యాయి. 11 గంటలకు 25.59 శాతం, మధ్యాహ్నం 1 గంటకు 43.07 శాతం, మధ్యాహ్నం 3 గంటలకు 57.25 శాతం, సాయంత్రం 5 గంటలకు 77.81 శాతం ఓట్లు పోలయ్యాయి. ఎన్నికల నిర్వహణా సరళిని రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు దిల్ నవాజ్ అహ్మద్, కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ వేర్వేరుగా పరిశీలించారు. కలెక్టర్ పీలేరు లోని 249 పోలింగ్ కేంద్రం ముందు సాయంత్రం ఐదు గంటల తర్వాత బారులు తీరారు. సాయంత్రం 6 గంటలకు పోలింగ్ కేంద్రాల ప్రధాన ద్వారాలను మూగించి, అప్పటి వరకు వచ్చి ఉన్న ఓటర్లు తమ ఓటు హక్కును వినియో గించుకోవడానికి సహకరించాలని ఎన్నికల సిబ్బందిని ఆదేశం చారు. కార్యక్రమంలో ఆర్ఒ, జెసి ఫర్హాన్ అహ్మద్‌ఖాన్, ఎఆర్ఒ మహబూబ్‌బాషా, డిఎస్‌పి, పీలేరు సిఐ మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

పీలేరులో పోలింగ్ సరళిని పరిశీలించేందుకు వెళుతున్న అభిషిక్త్ కిషోర్

సచివాలయ ఉద్యోగుల నిర్లక్ష్యం

ప్రజాశక్తి-బి.కొత్తకోట

ఎన్నికల విధులలో సచివాలయ ఉద్యోగుల నిర్ల క్ష్యం తేటతెల్లమైంది. ఓటు వేయడానికి రాలేని వారిని గుర్తించి వేపం చాల్సిన సచివాలయ ఉద్యోగులు తమ నిర్లక్ష్య ధోరణితో వృద్దులు, విభిన్న ప్రతి భావంతులు చాలా వరకు పోలింగ్ బూత్ లకు ఓటు వేయడానికి వచ్చి చాలా ఇబ్బంది పడ్డారు. కొందరు అయితే సచివాలయాల్లో అధికారులు ఓట్లు హోమ్ ఓట్లు వేసే వ్యవహారం తెలపకపోవడంతో సచివాలయ సిబ్బంది పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.పనితీరుని తెలపలేదని,హోం ఓట్లు విషయంలో కూడా సచివాలయం సిబ్బంది చాలా నిర్లక్ష్యంగా వహించారని ప్రజలు అసహనం వ్యక్తం చేశారు. నగర పంచాయతీ పరిధిలో 30 వేల జనాభాలో 22 మంది మాత్రమే హోం ఓట్లుగా గుర్తించడం సరికాదని అన్నారు. హోం ఓటింగ్ గురించి తమకు తెలియదని నడవలేని, నిలబడలేని స్థితిలో పోలింగ్ కేంద్రానికి వచ్చామని వృద్దులు ఆవేదన వ్యక్తం చేశారు.

వృద్ధురాలిని వీల్‌చైర్‌పై తీసుకెళుతున్న సహాయకులు

ప్రశాంతంగా ముగింపు

వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల్లో సోమవారం నిర్వహించిన సార్వత్రిక ఎన్నికలు అక్కడక్కడా చిన్నపాటి ఘటనలు మినహా ప్రశాంతంగా ముగిసింది. 13 అసెంబ్లీ, రెండు పార్లమెంట్ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. చాలా చోట్ల ఇవిఎంలు మొరాయించడంతో ఆలస్యంగా ప్రారంభమైంది. ఓటర్లు చాలా ఇబ్బందులు పడ్డారు. ఈ సారి మొదటిసారి ఓటు హక్కు పొందిన యువత ఓటు వేసేందుకు ముందుకొచ్చారు. శతాధిక వృద్ధులు ఇతరుల సాయంతో ఓటు వేశారు. విభిన్నప్రతిభావంతులు సైతం ఓటు హక్కును వినియోగించుకున్నారు.

రాయచోటిలో ఓటు వేసిన అన్నమయ్య జిల్లా డిఆర్ఓ సత్యనారాయణరావు దంపతులు, కుమార్తె

ఓటు వేసిన కడప కార్పొరేషన్ కమిషనర్ సూర్య సాయి చంద్ ప్రవీణ్ దంపతులు

ఓటు వేసిన మైదుకూరు వైసిపి అభ్యర్థి రఘురామిరెడ్డి, ప్రొద్దుటూరు టిడిపి అభ్యర్థి వరద రాజులరెడ్డి

ఓటు వేసిన పులివెందుల టిడిపి అభ్యర్థి బి.టెక్ రవి, జమ్మలమడుగు బిజెపి అభ్యర్థి ఆది నారాయణరెడ్డి

రైల్వేకోడూరులో ఓటు వేసేందుకు బారులు తీరిన ప్రజలు

ఓటు వేసిన మాజీ మంత్రి సి.రామచంద్రయ్య దంపతులు, జమ్మలమడుగు వైసిపి అభ్యర్థి సుధీర్‌రెడ్డి

ఓటు వేసిన కమలాపురం సిపిఐ అభ్యర్థి చంద్ర, మైదుకూరు టిడిపి అభ్యర్థి సుధాకర్ యాదవ్

ఓటు వేసిన మదనపల్లె వైసిపి అభ్యర్థి నిస్సార్ అహ్మద్, టిడిపి అభ్యర్థి సాజహాన్‌బాషా

రాజంపేట ఉర్దూ పాఠశాల వద్ద ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు

కడపలో వీల్‌చైర్‌లో ఓటు వేసేందుకు వచ్చిన వృద్ధుడు

పీలేరులో చంటి బిడ్డతో ఓటు వేసేందుకు వచ్చిన మహిళ

రాయచోటి డైట్ కాలేజీలో ఓటు వేసేందుకు వచ్చిన ముస్లిం మహిళా ఓటర్లు

ఖాజీపేటలో ఓటు వేసిన మాజీ మంత్రి డిఎల్.రవీంద్రారెడ్డి దంపతులు

ఎర్రగుంట్లలో ఓటు వేసిన మాజీ ఎంపీ సి.ఎం.రమేష్ దంపతులు

ఓటు వేసిన రైల్వేకోడూరు వైసిపి అభ్యర్థి శ్రీనివాసులు, రాయచోటి కాంగ్రెస్ అభ్యర్థి అల్లా బకాష్

పులివెందులలో ఓటు వేసేందుకు బారులుతీరిన ఓటర్లు

పులివెందుల్లో ఓటు వేస్తున్న కడప వైసిపి ఎంపీ అభ్యర్థి వై.ఎస్.అవినాష్‌రెడ్డి


కడపలో ఓటు వేస్తున్న వైసిపి అసెంబ్లీ అభ్యర్థి ఎస్.బి. అంజాద్‌బాషా

ఓటు వేసిన టిడిపి కడప అసెంబ్లీ అభ్యర్థి మాధవి దంపతులు, జమ్మలమడుగులో ఎంపీ అభ్యర్థి భూపేష్‌రెడ్డి దంపతులు

వాల్మీకిపురంలో ఓటు వేసిన వైసిపి అభ్యర్థి చింతల దంపతులు, ఓటు వేస్తున్న కడప మేయర్ సురేష్‌బాబు

చాపాడు మండలం చిన్నగులవలూరులో ఘర్షణ గురించి తెలుసుకుంటున్న ఎస్‌పి సిద్ధార్థ్ కౌశల్

చినుకులతో చిగురిస్తున్న ఆశలు

సేద్యాలకు సిద్ధమవుతున్న రైతులు - ఈ ఏడాది వర్షాలు సకాలంలో పడతాయనే ఆశ

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

గత ఏడాది సకాలంలో వర్షాలు పడక ఖరీఫ్ సాగు చాలా వరకు తగ్గిపోయింది. ప్రస్తుతం వాతావరణంలో వచ్చిన మార్పుల నేపథ్యంలో అక్కడక్కడ చినుకులు పడుతున్నాయి. ఈ పరిస్థితుల్లో రైతులు తమ పొలాలను సాగుకు సిద్ధం చేసేందుకు సేద్యం పనులు మొదలెట్టారు. వేసవి ముగింపు దశకు చేరుకుంటున్న నేపథ్యంలో చినుకులు పడడంతో అన్నదాతల్లో పంటల సాగు పట్ల ఆశలు చిగురిస్తున్నాయి. వర్షాలు సకాలంలో పడుతాయనే సంతోషంలో పొలాలను సిద్ధం చేస్తున్నారు. వేసవి దుక్కులపై దృష్టి సారిస్తున్నారు. ఈ దుక్కులే ఏడాది పొడవునా వివిధ రకాల పంటలకు దోహదపడతాయని రైతులు చెబుతున్నారు. రైతుకు వేసవి దుక్కులు బహుళ ప్రయోజనాలు కలిగిస్తాయి. మార్చి వరకు శ్రమించిన రైతులు తొలకరి చినుకుల కోసం ఎదురు చూడడం పరిపాటి. ప్రస్తుత పరిస్థితుల్లో వేసవి దుక్కులపై అన్నదాతలు సమాలోచనలు జరుపుతున్నారు. ఇప్పటికే వేసవి 35 శాతం కాలం గడిచింది. మరో 65 శాతం గడిస్తే ఊరట కలుగుతుందని రైతులు భావిస్తున్నారు. సాధారణంగా మే నెలలో అకాల వర్షాలు వస్తే రైతుకు

ట్రాక్టర్‌తో పొలం దున్నుతున్న రైతు

ఊరటనిస్తుంది. బహుశా మే నెల 15వ తేదీ నుంచి రైతుకు కొంత ఉపశమనం లభిస్తుంది. ఇక సాధారణంగా జూన్ మొదటి వారంలో నైరుతి రుతుపవనాలు రావాల్సి ఉంది. వీటినే తొలకరి లేదా ముంగారి చినుకులు అంటారు. గత కొంత కాలంగా నైరుతి రుతుపవనాలు గతి తప్పాయని రైతులు చెబుతున్నారు. జూన్ మొదటి వారంలో రావాల్సిన రుతుపవనాలు కాస్త ఆలస్యంగా ప్రవేశిస్తున్నాయి. దీని వల్ల రైతులు పలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. ఈ లోపు ఏదైనా అకాల వర్షాలు వచ్చి వాతావరణం కాస్త చల్లబడితే రైతులు వేసవి సేద్యాలకు ఉపక్రమించే అవకాశం ఉంది. వేసవి దుక్కులు రైతుకు ఏడాది పొడవునా సాగు చేసే పంటలకు మిక్కిలి ఉపకరిస్తాయని రైతులు చెబుతున్నారు. వేసవిలో దుక్కులు లోతుగా చేయాలని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. దీని వల్ల లోపల దాగి ఉండే క్రిమికీటకాలు బయటకు వచ్చి ఎండలకు చనిపోతాయి. తద్వారా కలుపు నివారణ సమస్య తగ్గుతుందని రైతులు చెబుతున్నారు. అలాగే భూమిని ఏటవాలుగా దున్నడం వల్ల వర్షపు నీరు లోపలికి ఇంకిపోతుంది. తద్వారా వర్షాలు తక్కువ పడిన సమయంలో పైరు కాస్త నిలదొక్కుకుంటుందని రైతులు అభిప్రాయపడుతున్నారు. ఈ పరిణామ క్రమంలో నైరుతి రుతుపవనాల వల్ల మెండుగా వర్షాలు వస్తే రైతులు ఏరువాక సేద్యాలు సాగిస్తారు. అనంతరం ఖరీఫ్ దిశగా సాగించే పంటలకు అనుకూలంగా ఉంటుంది. కాగా ఖరీఫ్ సీజన్ ప్రారంభం నాటికి ముందే ప్రభుత్వం కూడా రాయితీ విత్తన కాయలను అందించాల్సి ఉంది. వీటితోపాటు ఎరువులను కూడా కనీసం 50శాతం రాయితీపై అందిస్తే రైతులు కాస్త ఊపిరి పీల్చుకుంటారు. ఏది ఏమైనా ఈ ఏడాది పంటలు సాగు చేసే రైతులకు ప్రకృతి అన్ని విధాలా కరుణించాలని ఆశిద్దాం.

అధ్వానంగా రోడ్లు.. రాకపోకలకు ఇబ్బందులు

సిమెంట్ రోడ్డు లేని కాలనీ

ప్రధాన రహదారి వెంబడి ప్రవహిస్తున్న మురుగునీరు

ప్రజాశక్తి - చాపాడు

మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని కూరగాయల మార్కెట్ నుండి కడప రోడ్డులోని సాయిబాబా గుడి వరకు ఉన్న రోడ్డు, ఈ ప్రాంతంలో ఉన్న కాలనీలు అధ్వానంగా ఉన్నాయి. ఈ ప్రాంతంలో అధికంగా సంచార జాతికి చెందిన ప్రజలు, ఎస్సీలు నివాసం ఉంటున్నారు. ఇప్పటికీ ఈ కాలనీలలో సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేయక పోవడంతో మట్టి రోడ్లు దర్శనమిస్తున్నాయి. ప్రధాన రహ దారి వెంబడి సిమెంట్ రోడ్డు ఉన్నప్పటికీ ఎక్కువ ప్రాం తాల్లో ఎత్తుతగ్గులు ఉండడంతో నీరు అధికంగా నిలు స్తోంది. అంతేకాకుండా ప్రధాన రోడ్డు వెంబడి డ్రయినేజీ లేకపోవడంతో 8నీరు అధికంగా సిమెంట్ రోడ్డుపై పారు తోంది. ఈ రోడ్డు పక్కనే ఉన్న ప్రధాన కాలువలో డ్రయినేజీ నీరు ప్రవహిస్తూ అధ్వానంగా ఉంది. ఈ కాలువను ఆధు నీకరణ చేయడంలో మున్సిపాలిటీ అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. వర్షాకాలంలో చెరువు నీరు అధికంగా ప్రవహిస్తూ కాలనీలలో నీరు వస్తోంది. కాలువ వెంబడి ఆక్రమణలు ఎక్కువయ్యాయి. వీటిని పరిరక్షించడంలో అధికారులు విఫలమయ్యారనే ఆరోపణలున్నాయి. మున్సిపాలిటీ ఏర్పడి తొమ్మిదేళ్లు అయినప్పటికీ ప్రధాన మార్గమైన రోడ్డును అభివృద్ధి చేయడంలో అధికారులు, పాలకులు పూర్తిగా విఫలమయ్యారు. ఇప్పటికైనా ప్రత్యేక నిధులను వెచ్చించి మార్కెట్ నుండి కడప రోడ్డును అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

దారులు ఇలా.. రాకపోకలు సాగించేదెలా..!

ఖాజీపేట : ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులను ఖర్చు చేస్తున్నా కనీస సదుపాయాలు మాత్రం సమకూరడంలేదు. గ్రామీణ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడంతోపాటు కష్టాలు పడుతున్నారు. మండలం పరిధిలోని దుంపలగట్టు అంకాలమ్మ అమ్మవారి ఆలయం నుంచి పాటిమీద పల్లె వరకు వెళ్లే మార్గమంతా బాగా దెబ్బతింది. తారు రోడ్డుపై కంకరపైకి తేలడంతో ప్రజలు రాకపోకలు సాగించాలంటే తీవ్ర ఇబ్బందులు పడు తున్నారు. రహదారికి మరమ్మతులు చేపట్టాలని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా చర్యలు కరువయ్యాయని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రహదారికి మరమ్మతులు చేపట్టి సమస్య లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

మరమ్మతులకు నోచుకోని దారి

గాలులకు నేలకొరిగిన అరటి చెట్లు

పులివెందుల టౌన్ : గాలుల బీభత్సంతో అరటి చెట్లు నేలకొరిగాయి. సోమవారం సాయంత్రం ఈదురు గాలి, ఉరుములు, మెరుపులతో మండలంలోని ఇ.కొత్తపల్లి పంచాయతీ పరిధిలో గెల దశలో ఉన్న అరటి పంట నేలకొరిగింది. పంట తీవ్రంగా దెబ్బతింది. రైతు రామయ్యకు చెందిన 4.5 ఎకరాలు గెల దశలో ఉన్న అరటిపంట పూర్తిగా దెబ్బతింది. సుమారు రూ.5 లక్షల వరకు నష్టం వాటిల్లిందని రైతు వాపోయాడు. అరటి ధరలు ఆశాజనకంగా ఉండడంతో పంట కూడా బాగా ఉండడం వల్ల మంచి దిగుబడి వస్తుందన్న సమయంలో అకాల గాలులు వల్ల చేతికి వస్తుందన్న పంట నేలపాలైందని ఆవేదన వ్యక్తం చేశాడు. సంబంధిత అధికారులు ప్రభుత్వానికి నివేదికలు పంపి నష్టపోయిన పంటకు పరిహారం అందించాలని రైతు కోరుతున్నాడు.

డిఎస్‌పికి ఫిర్యాదు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

దొంగ ఓట్లను అడ్డుకున్న కాంగ్రెస్ శ్రేణులు

ప్రజాశక్తి - వేంపల్లె

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి వేంపల్లెలోని 242 బూత్‌లో సైకిలింగ్ పద్ధతిలో దొంగ ఓట్లు వేస్తుండడంతో కాంగ్రెస్, టిడిపి, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులతోపాటు కాంగ్రెస్ అభ్యర్థి ధృవకుమార్ రెడ్డి అడ్డుకున్నారు. సోమవారం జరిగిన ఎన్నికల్లో మెయిన్ బజార్‌లో ఉన్న ఉర్దూ పాఠశాలలోని 242 బూత్‌లో వైసిపి నేతలు సైకిలింగ్ పద్ధతిలో ఓట్లు వేయడం జరిగింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్, ఆమ్ఆద్మీ పార్టీ, టిడిపి శ్రేణులు సైకిలింగ్‌పై పులివెందుల డిఎస్పీ వినోద్‌కుమార్‌కు సమాచారం ఇచ్చారు. వెంటనే డిఎస్‌పి అక్కడికి చేరుకొని దొంగ ఓట్లు సైకిలింగ్ జరగకుండా చర్యలు తీసుకున్నారు. సైకిలింగ్ కింద వైసిపి నేతలు దొంగ ఓట్లు వేసుకోవడం శోచనీయమని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి అన్నారు. ఇలా పాల్పడడం మంచి పద్ధతి కాదని కాంగ్రెసు అభ్యర్థి ధృవకుమార్ రెడ్డి అన్నారు. దొంగ ఓట్లు వేసుకోనేందుకు వైసిపి నేతలు చేసిన ప్రయత్నం ఫలించలేదని చెప్పారు.

సిబిఎస్ఇ ఫలితాల్లో ఐడిపిఎస్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - చాపాడు

సిబిఎస్ఇ విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో స్థానిక ఐడిపిఎస్ విద్యార్థులు వందశాతం ఫలితాలతో తమ సత్తా చాటారని పాఠశాల చైర్మన్ డాక్టర్ వి.జయచంద్రారెడ్డి తెలిపారు. 500కుపైగా మార్కులు 9 మందికిరాగా వారిలో షేక్ అసిఫా(553), పి. యషితరెడ్డి(538), ఇఎస్ షేక్ మహమ్మద్ అఫ్సాన్(522), యన్.తన్యసాయి మహేశ్వరరెడ్డి(518), ఎంఎ వెంకటహర్ష వర్ధన్(517) మార్కులతో మొదటి ఐదు స్థానాల్లో నిలిచారని తెలిపారు. పాఠశాల డైరెక్టర్ వి.లోహిత్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల తొలి ఫలితాలలోనే ఇలా ముందంజలో నిలవడం చాలా సంతోషకరమన్నారు. జీవితంలో మరింత పైస్థాయికి విద్యార్థులు ఎదగాలని ఆశించారు. ప్రిన్సిపల్ బి.రవీంద్ర విద్యార్థుల కష్టానికి తగిన ప్రతిఫలం దక్కిందని వారికి శుభాకాంక్షలు తెలిపారు.

వైసిపి నాయకుడి బొలెరో వాహనం దగ్ధం

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని పల్లవోలు గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి తర్వాత వైసిపి నాయకుడు రమణయ్యకు చెందిన బొలెరో వాహనాన్ని టిడిపి నాయకులు పెట్రోల్ పోసి దగ్ధం చేశారు. ఖాదర్‌పల్లెకు చెందిన పరారీలో ఉన్న టిడిపి నాయకులు రమణయ్యకు ఫోన్ చేసి బెదిరించారని తెలిపారు. బాధితుడు రమణయ్య ఫిర్యాదు మేరకు ఎస్ఐ కొండారెడ్డి కేసు నమోదు చేశారు. ముందస్తు జాగ్రత్తగా బందోబస్తు ఏర్పాట్లు చేపట్టారు.

దగ్ధమైన బొలెరో వాహనం

స్వల్ప ఘర్షణలు మినహా ప్రశాంతంగా పోలింగ్

ఓటు వేసిన పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి సోమవారం జరిగిన ఎన్నికల్లో తమ ఓటు హక్కును ఆయా పార్టీల నాయకులు వినియోగించుకున్నారు. వేంపల్లెలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి, వైసిపి నేత సతీష్ రెడ్డి ప్రాథమిక పాఠశాలలో ఓటు వేశారు. అలాగే జడ్పిటీసీ రవికుమార్‌రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ చంద్రఓబుల్‌రెడ్డి, సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు, ఎంపిపి లక్ష్మి గాయత్రి, టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ధ్రువకుమార్ రెడ్డి ఓటు వేశారు. ఈ సందర్భంగా వారు ఎన్నికల సరళిని కూడా పరిశీలించారు. సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి వేంపల్లెలోని పోలింగ్ బూత్‌లను కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పరిశీలించారు. సోమవారం సార్వత్రిక ఎన్నికలు జరగడంతో వేంపల్లెలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో జరుగుతున్న ఓటింగ్ సరళిని పరిశీలించారు. అలాగే ఓటింగ్ శాతాన్ని కూడా పోలింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. టిడిపి కడప పార్లమెంటు అభ్యర్థి భూపేష్‌రెడ్డి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో, భారతి పాఠశాలలో జరిగే ఓటింగ్ సరళిని పరిశీలించారు. దొంగ ఓట్లు పడకుండా పోలీసులు అధికారులు, పోలింగ్ అధికారులు పని చేయాలని కోరారు. పోలింగ్ బూత్ వద్ద గుంపులు లేకుండా చేయాలని కోరారు.

బిడ్డాలమిట్టలో టిడిపి, వైసిపి నేతలు మధ్య ఘర్షణ

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి సోమవారం జరిగిన ఎన్నికలు వేంపల్లె మండల వ్యాప్తంగా ప్రశాంతంగా జరిగింది. ఓటు వేసేందుకు వృద్ధులు, మహిళలు ఉత్సాహంగా పోలింగ్ బూత్‌ల వద్దకు చేరుకున్నారు. ఉదయం 6 గంటలకే ఆయా పోలింగ్ బూత్‌ల వద్ద ఓట్లు వేసేందుకు ప్రజలు తరలి రావడంతో ఆ ప్రదేశం నిండిపోయింది. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పోలింగ్ బూత్‌ల వద్ద ప్రజలు బారులుతీరారు. రెండు గంటల నుండి ఓటింగ్ మందగించింది. బిడ్డాలమిట్ట ప్రాంతంలో ఉన్న పోలింగ్ కేంద్రాల వద్ద వైసిపి, టిడిపి నాయకులు మధ్య మాటల యుద్ధం జరిగి స్వల్ప ఘర్షణ వరకు దారి తీసింది. వైసిపి నేతలు టిడిపి నాయకులపై దాడి చేశారు. విషయం తెలుసుకున్న సిఐ హుటాహుటినా ప్రాంతానికి వెళ్లి ఘర్షణ జరగకుండా చర్యలు తీసుకోవడంతో సద్దుమణిగింది. ఓటింగ్ జరిగే సమయంలో వైసిపికి చెందిన కొందరు సైకిలింగ్ చేయడం జరిగింది. ఆయా పోలింగ్ బూత్‌ల వద్ద రింగ్గింగ్ జరగకుండా టిడిపి నాయకులు మోహరించారు. ఎలాంటి ఘర్షణలు జరగకుండా పులివెందుల డిఎస్పీ వినోద్‌కుమార్, సిఐ చాంద్ బాషా పోలింగ్ కేంద్రాల వద్ద ఆయా పార్టీల నేతలు గుంపులు లేకుండా చేశారు. ఓటింగ్ జరిగే సమయంలో వాతావరణం కూడా అనుకూలించడంతో ప్రజలు ఓట్లు వేసేందుకు తరలివచ్చారు. ఎక్కువగా మెయిన్‌బజార్‌లో ఉన్న పోలింగ్ బూత్‌ల వద్ద ఇరు పార్టీల నాయకులు మోహరించి ఉండడంతో ఉద్రిక్తతకు దారి తీసింది. మండల వ్యాప్తంగా దాదాపు 80 శాతంపైగా ఓటింగ్ జరిగినట్లు అధికారులు తెలిపారు. చిన్నచిన్న సమస్యలు తప్ప ఎన్నికలు ప్రశాంతంగా జరగడంతో అధికారులు, పోలీసులు, ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఆయా పోలింగ్ బూత్‌లను టిడిపి పులివెందుల అసెంబ్లీ అభ్యర్థి బిటెక్ రవీంద్రనాథ్‌రెడ్డి ఓటింగ్ సరళిని పరిశీలించారు.

చాపాడు : పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న ఎంపీ అభ్యర్థి అవినాష్‌రెడ్డి

చాపాడు : మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఇవిఎంలు మొరాయించడంతో ఓటర్లు వేచి చూడాల్సి వచ్చింది. ముఖ్యంగా బద్రిపల్లి, వెదురూరు, రాజుపాలెం, అయ్యవారిపల్లె గ్రామాల్లో పోలింగ్ ఆలస్యమైంది. ఆయా గ్రామాల్లో ఒకే పోలింగ్ కేంద్రం ఉండడం ఓటర్లు వెయ్యికిపైగా ఉండడంతో ఓటింగ్ ఆలస్యమైంది. ఓటర్లు ఎండలో నిలబ్డారు. ఎన్నికల అధికారి ఆయా గ్రామాలకు అదనపు సిబ్బందిని నియమించారు. దీంతో పోలింగ్ ప్రక్రియ కాస్త వేగం పెరిగింది. రాజుపాలెం, అయ్యవారిపల్లె గ్రామాల్లో ఆరు గంటలకు కూడా ఓటర్లు బారులు తీరి ఉన్నారు. టిఒ పల్లెలో మాత్రం మధ్యాహ్నం మూడు గంటలకే 70 శాతం పైగా పోలింగ్ పూర్తయింది.

పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

మైదుకూరు నియోజకవర్గ పరిధిలో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సరళిని వైసిపి ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి పరిశీ లించారు. ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అల్లాడుపల్లి, పెద్ద గురువలూరు, చిన్న గురువలూరు, నక్కలదిన్నె గ్రామాల్లో పర్యటించారు. ఎంపీ అవినాష్‌రెడ్డి ఖాదర్‌పల్లె, పల్లవోలు గ్రామాల్లో పర్యటించారు. ఓటింగ్ జరుగుతున్న తీరును వారు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే కుమారుడు నాగిరెడ్డి, ఖాదర్‌పల్లె, పల్లవోలు, నక్కలదిన్నె గ్రామాల్లో ఓటింగ్ సరళిని పరిశీలించారు.

సింహాద్రిపురం : సార్వత్రిక ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఉదయం నుంచి ఓటర్లు బారులు తీరారు. సోమవారం ఉదయం ఏడు గంటల నుంచి పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. మండల వ్యాప్తంగా 36 పోలింగ్ కేంద్రాలలో 25,942 మంది ఓటర్లు ఉన్నారు. ఓటర్లు తమ ఓటు హక్కును వినియో గించుకోవడానికి దూర ప్రాంతాల నుంచి సైతం వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ముఖ్యంగా వృద్ధులు, విభిన్నప్రతిభావంతులు, మహిళలు పెద్ద ఎత్తున తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నడవలేని వారు వీల్ చైర్ సాయంతో ఎలక్షన్స్ సిబ్బంది పోలింగ్ కేంద్రంలోకి తీసుకెళ్లి ఓటు వేసేలా చర్యలు తీసుకున్నారు. మండల వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు.

ముద్దనూరు : ఎన్నికల సరళిని పరిశీలిస్తున్న షర్మిల

ముద్దనూరు : సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. యువత, మహిళలు, పురుషులు, చంటి బిడ్డల తల్లులు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగిం చుకున్నారు. వృద్ధులు, విభిన్నప్రతిభావంతులు వాకర్లు, వీలు చైర్లలో వచ్చి ఓటు వేశారు. కొందరిని ఎత్తుకెళ్ళి ఓటు వేయిం చారు. ఎన్నికల అధికారులు మండలంలోని 38 పోలింగ్ బూత్‌ల్లో ఎన్నికలు నిర్వహించారు. మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలోని పోలింగ్ బూత్‌లను కడప కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి షర్మిల. ఎమ్మెల్యే అభ్యర్థి బ్రహ్మానందరెడ్డి, బిజెపి అభ్యర్థి ఆది నారాయణరెడ్డి, ముద్దనూరు మాజీ ఎంపిపి మునిరాజారెడ్డి, స్వతంత్ర అభ్యర్థి అల్లె ప్రభావతి, మాజీ ఎమ్మెల్సీ శివనాథ్‌రెడ్డి పరిశీలించి పోలింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. 87.79శాతం పోలింగ్ నమోదైంది. ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సిఐ దస్తగిరి ఆధ్వర్యంలో ఎస్ఐ మైనుద్దీన్ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. కేంద్ర బలగాలు, ప్రత్యేక దళాలు, పోలీసులతో కట్టుదిట్టమైన బందోబస్తు నిర్వహించారు.

మైదుకూరు : బారులుతీరిన ఓటర్లు

మైదుకూరు : మండలంలో సోమవారం పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఎక్కడా ఎలాంటి సంఘటనలకు చోటు లేకుండా ప్రశాంతంగా పోలింగ్ జరగడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం అవుతుంది. పోలీసులు, అధికారులు పోలింగ్ సరళిని నిరంతరం పర్యవేక్షిస్తూ పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించారు. జాండ్లవరం వీఆర్వో కాలనీలో, ఎన్.ఎర్రవల్లిలో కొద్దిసేపు ఇవిఎంలు పనిచే యలేదు. అది మినహా అన్నిచోట్ల సజావుగా పనిచేశాయి. ఎర్రబల్లె, మూలబాట వీధిలో ఎస్పీ సిద్ధార్థ కౌశల్ పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి, టిడిపి అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. మైదుకూరు మండలంలో అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఉదయం ఐదున్నర గంటలకే ఓటర్లు బారులు తీరారు. ముఖ్యంగా మహిళా ఓటర్లు ఓటు వేసేందుకు ఉత్సాహం చూపడంతో క్యూ లైన్లు భారీగా పెరిగిపోయాయి. మైదుకూరు హైస్కూల్లో ఓటర్లతో పాఠశాల ఆవరణ నిండిపోయింది.

చక్రాయపేట : పులివెందుల నియోజకవర్గంలోని చక్రాయపేట మండలంలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినట్లు సీఐ గోవిందరెడ్డి పేర్కొన్నారు. మండలంలో 39 పోలింగ్ బూత్‌ల్లో 72.85శాతం పోలైనట్లు తహశీల్దార్ బెన్సీ రాజ్ తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా జరగడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అక్కడక్కడ ఇవిఎంలు మొరాయించినప్పటికీ సంబంధిత అధికారులు సరిచేశారు. సీఐ ఆధ్వర్యంలో భారీ ఎత్తున పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

లింగాల : ఓటు వేసేందుకు బారులుతీరిన మహిళలు

లింగాల : మండలంలో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికలు 85శాతం ఓటింగ్ జరిగింది. మండలంలోని 19 పంచాయతీల్లో ఆయా గ్రామ ప్రజలు ఓటును వినియోగించుకున్నారు. ఈ ఎన్నికల సందర్భంగా మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు తగిన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉదయం 7 గంటల నుంచి ఆయా గ్రామాల్లో పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వృద్ధులు, విభిన్నప్రతిబావంతులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

వేంపల్లె : సతీష్‌రెడ్డితో మాట్లాడుతున్న భూపేష్‌రెడ్డి

సింహాద్రిపురం : ఓటు వేయడానికి వచ్చిన వృద్ధ మహిళ

కడప : నిర్మానుష్యంగా ఉన్న వైవి స్ట్రీట్

వైఎస్ఆర్ సమాధికి నివాళులర్పిస్తున్న పిసిసి అధ్యక్షులు షర్మిల

వైఎస్ఆర్ ఘాట్ వద్ద వైఎస్.షర్మిల నివాళులు

ప్రజాశక్తి-వేంపల్లె

మండలంలోని ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రంలో ఉన్న వైఎస్ఆర్ సమాధి వద్ద కుమార్తె కాంగ్రెస్ పార్టీ పిసిసి చీఫ్ షర్మిలారెడ్డి ఘనంగా నివాళులర్పించారు. సోమవారం జరిగిన ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకొనేందుకు మల్లెలమ్మపల్లెకు విచ్చేసిన పిసిసి చీఫ్, కడప పార్లమెంటు అభ్యర్థి షర్మిలారెడ్డి ఓటును వేసే ముందు తన తండ్రి వైఎస్ఆర్ సమాధి వద్దకు తన భర్త బ్రదర్ అనిల్‌తో కలిసి వెళ్లి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మల్లెలమ్మపల్లెలో ఉన్న బూత్‌లో ఓటు హక్కును వినియోగించుకున్నారు.

కలికిరి : ఓటు వేసిన అనంతరం సిరా గుర్తు చూపుతున్న మాజీ సిఎం కిరణ్‌కుమార్‌రెడ్డి, కుటుంబ సభ్యులు

ఓటుహక్కు వినియోగించుకున్న 'నల్లారి' కుటుంబ సభ్యులు

ప్రజాశక్తి-కలికిరి

మండలంలోని పలువురు నాయకులు తమ ఓటును సద్వినియోగం చేసుకున్నారు. 2024 సార్వత్రికల సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి, పీలేరు నియోజకవర్గం టిడిపి అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి తమ కుటుంబ సభ్యులతో పతేగడ పంచాయతీ నగిరిపల్లిలో తమ ఓటును సద్వినియోగం చేసుకున్నారు. వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆగా మొహిద్దీన్ పల్లవోలు పంచాయతీ గడికస్పాలోని పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. రాష్ట్ర ముస్లిం మైనార్టీ కమిషన చైర్మన్ల్ డాక్టర్ ఇక్బాల్అహ్మద్ మహల్‌లో తన ఓటును సద్వినియోగం చేసుకున్నారు.

పోలింగ్ కేంద్రాల్లో మొరాయించిన ఇవిఎంలు

- ఓటర్లకు తప్పని అవస్థలు

ప్రజాశక్తి-బి.కొత్తకోట

నగర పంచాయతీ పరిధిలోని ఉర్దూ హైస్కూల్ నందు 167,168 పోలింగ్ బూతుల్లో ఈవీఎం మిషన్లు కొద్దిసేపు మొరాయిం చాయి. దీంతో ఓటర్లు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొన్నారు.రెండుసార్లు ఇవి ఎంలకు బ్యాటరీలు మార్చిన కూడా పనిచే యకపోవడంతో గంటసేపు పైగా వేచి చూసి చాలామంది ఓటర్లు వెనుతి రిగిపోయారు. సాయంత్రం 6 గంటలకు 167 పోలీంగ్ బూత్‌లో 74 శాతం,168 పోలీంగ్ బూత్‌నందు 73 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. **పెద్దమండ్యం :** మండలంలో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఓటింగ్ ప్రశాంతంగా జరిగింది. మండలంలో 31 పోలింగ్ కేంద్రాల్లో 28 వేల 250 మంది ఓటర్లు ఉన్నారు. 80 శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును వివేగించుకున్నారు. ఈ ఏడాది వెబ్ కెమెరాలో ఏర్పాటు చేయడం వల్ల ప్రజాస్వామ్యబద్ధంగా ఓటు హక్కును ఓటర్లు వినియోగించుకున్నారు. ఇవిఎంలు మోరాయిం చడంతో పోలింగ్ ఆలస్యమైంది. బండమీదపల్లి పంచాయతీ తుంకపల్లి, సిద్దవారం పంచాయతీ కోటగుట్టపల్లి, పెద్ద మండ్యం పంచాయితీ రెడ్డివారిపల్లి, శివపురం, బండ్రేవు, కలిచెర్ల ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో ఓటర్లు బారులు తీరారు. ఎలాంటి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డిఎస్‌పి ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలోప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.

చెదురుమదురు ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతం

ప్రజాశక్తి-మదనపల్లి

మదనపల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రెండు, మూడు సంఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. నియోజకవర్గ ఆర్ఒ సి.హరిప్రసాద్ పర్యవేక్షణలో సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా సోమవారం నియోజకవర్గంలోని 260 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోడానికి ఉదయం 7 గంటల నుంచే బారులు తీరి నిలుచున్నారు. మదనపల్లి అసెంబ్లీ నియోజకవర్గాన్ని సమస్యాత్మక నియోజకవర్గంగా గుర్తించిన ఎన్నికల సంఘం 160 పోలింగ్ స్టేషన్లలో వెబ్‌క్యాంలను ఏర్పాటు చేశారు. ఎలాంటి అల్లర్లకు అవకాశం ఇవ్వకుండా వివిధ పోలీసు బలగాలతో గట్టి బందోబస్తు నియమించారు. మదనపల్లి రూరల్ మండల పరిధిలోని కొత్తపల్లిలో, పెంచిపాడు రోడ్డు నందుగల రవీంద్రనాథ్ ఠాగూర్ స్కూల్‌లో పోలింగ్ స్టేషన్లో టిడిపి, వైసిపి నాయకులు మధ్య తోపులాట జరిగింది.మదనపల్లి పట్టణంలోనే మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పోలింగ్ చేసిన సమీపంలో వైసిపి నాయకులు టిడిపి నాయకులు పై దాడికి దిగే ప్రయత్నం జరిగింది. రామారావుకాలనీ వద్ద గల పోలింగ్ స్టేషన్లో ఓ వ్యక్తి ఏజెంట్ నని ఎలాంటి గుర్తింపు కార్డు లేకుండానూ పోలింగ్ స్టేషన్‌లోకి వెళ తుండడంతో కూటమి అభ్యర్థి షాజహాన్‌బాషా భార్య గుల్జార్ బేగం అభ్యంతరం తెలపడంతో పోలీసులు అతన్ని బయటకు పంపారు. **రాయచోటి :** రాయచోటి నియోజకవర్గంలో సార్వత్రిక ఎన్నికలు పశాంతంగా జరిగాయి. నియోజకవర్గంలో 292 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభమే సాయంత్రము 6 గంటలకు ముగిసింది.73.64 శాతం మంది ఓటర్లు ఓటును వినియోగించుకున్నారు. రాయచోటి నియోజకవర్గంలోని అన్ని మండలాలలో చదురు ముదురు సంఘటనలు మినహా ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. వైసిపి అభ్యర్థి గడికోట శ్రీకాంత్‌రెడ్డి రామాపురం మండలం శుద్ధమలలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. నియోజకవర్గంలో ప్రతి ఒక్క పోలింగ్ స్టేషన్‌లో వైసిపి అభ్యర్థి శ్రీకాంత్ రెడ్డి తిరుగుతూ ఓటర్లను కలుసుకున్నారు. టిడిపి అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి చిన్నమండెం మండలం పడవ ఒటికోన బోడిరెడ్డిగారిపల్లెలో ఓటు హక్కును విని యోగించుకున్నారు.

లక్కిరెడ్డిపల్లిలో క్యూలో నిల్చున్న ఓటర్లు

లక్కిరెడ్డిపల్లి మండలం చౌటపల్లి పోలింగ్ కేంద్రం సమీపంలో టిడిపి వాహనాలపై వైసీపీ నాయకులు దాడి చేశారు. విషయం తెలుసుకున్న అడిషనల్ ఎస్‌పి హేమావతి, డిఎస్‌పి శ్రీధర్‌బాబు సంఘటన స్థలానికి చేరుకొని ఇరు వర్గాలను చెదరగొట్టి ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించారు. **రామాపురం**: మండలంలో 13 గ్రామపంచాయతీ పరిధిలోని 32 పోలింగ్ కేంద్రాల్లో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 80 శాతం ఓట్లు పోలయ్యాయి. మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలుగా పోలీసులు శాంతిభద్రతలు పర్యవేక్షణలో తీసుకున్నారు. మండలంలో ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్దకు ఐదు మొబైల్ టీంలు, రెండు స్పెషల్ టీంలు విస్తృతంగా తిరిగాయి. గతంలో ఎన్నడూ కూడా చూడని విధంగా ఎన్నికలు జరగడం పట్ల ప్రజలు ఓటర్లు ఊపిరి పిలుచుకున్నారు. చిట్లూరు, నల్లగుట్టపల్లి పంచాయతీలోని కొత్తపల్లిన, సూర్యనారాయణపురంలో రాత్రి వరకు పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరారు. **లక్కిరెడ్డిపల్లి :** మండలంలో చెదురు ముదురు ఘటనలు మినహా పశాంతంగా జరిగాయి. ఉదయం 7 గంటల నుండి ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరి ఓటు వేశారు. చుకున్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని అధికారులు పోలింగ్ కేంద్రాల వద్ద చలువ పందిళ్లు, తాగునీటి సౌకర్యాలు ఏర్పాటు చేశారు. చౌటుపల్లి పోలింగ్ కేంద్రం 32 లో ఉదయం 11.30 గంటలకు టిడిపి జనరల్ ఏజెంట్ పోలింగ్ కేంద్రంలోకి వస్తూ పోతూ ఉండడంతో వైసిపి ఏజెంట్లు ప్రతిసారి ఎందుకు వస్తావు మాట మాట పెరిగి ఇరు పార్టీల ఏజెంట్ల మధ్య గొడవకు దారి తీసింది. ఇరువర్గాలు రాళ్లు రువ్వుకున్నారు. అదనపు ఎస్‌పి హైమా వతి, డిఎస్‌పి శ్రీధర్ సంఘటన స్థలానికి చేరుకుని ఇరు వర్గాలు చెదరగొట్టి పోలింగ్ సజావుగా సాగేలా చూశారు. పోలింగ్ కేంద్రాలను టిడిపి అభ్యర్థి రాంప్రసాద్‌రెడ్డి పరిశీలించారు.

జిల్లాలో పోలింగ్ ప్రశాంతం

అన్నమయ్య జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్

ప్రజాశక్తి-పీలేరు

అన్నమయ్య జిల్లాలో ఎన్నికల సందర్భంగా పోలింగ్ ప్రశాంతంగా జరుగుతోందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ అన్నారు. సోమవారం సాధారణ ఎన్నికల పోలింగ్ సందర్భంగా పీలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న పోలింగ్ సరళిని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలోని 1609 పోలింగ్ కేంద్రాల్లో ప్రశాంతంగా ఓటింగ్ జరుగుతోందన్నారు. జిల్లాలో మధ్యాహ్నం 1.00 గంటకే 45 శాతం పోలింగ్ నమోదు కావడం జరిగిందని, ఓటర్లందరూ పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. సాయంత్రం 6 గంటల వరకు క్యూ లైన్లోని ఓటర్లందరికీ ఓటు హక్కు కల్పించడం జరుగుతుందని, క్యూలో ఉన్న వారందరికీ ఓటు వేసే అవకాశం కల్పించాలని ఎన్నికల నిర్వహణాధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్యూలైన్ లోని ఓటర్ల గుర్తింపు కార్డులను పరిశీలించి పోలింగ్ కేంద్రాల్లో వసతులు ఎలా ఉన్నాయి, పోలింగ్ ఎలా జరుగుతోందని ఓటర్లను అడిగి తెలుసుకున్నారు.

ఓటర్లతో మాట్లాడుతున్న కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

ఓటు కోసం బారులుతీరిన ప్రజలు

మదనపల్లిలో బారులు ఓటుకోసం తీరిన మహిళలు

వాల్మీకిపురం ఓటు కోసం క్యూకట్టిన మహిళలు

బి.కొత్తలో క్యూలో నిల్చున్న వృద్ధులు

రాజంపేటలో పోలింగ్ కేంద్రం వద్ద గుమికూడిన ఓటర్లు

లక్కిరెడ్డిపల్లెలో పోలీసులకు సూచనలిస్తున్న ఎఎస్‌పి హైమావతి

వాల్మీకిపురంలో ఓటుహక్కు వినియోగించుకున్న 94ఏళ్ల వృద్ధురాలు శాంతమ్మ.

పెద్దమండ్యంలో క్యూకట్టిన ఓటర్లు

ఓటు వేసేందుకు వెళుతున్న వృద్ధులు

ఓటు కోసం క్యూలో నిల్చున్న ఓటర్లు

రామసముద్రంలో క్యూలోనిల్చున్న ఓటర్లు

వీల్‌చైర్‌పై ఓటువేసేందుకు వెళుతున్న వృద్ధుడు

రాయచోటి అబ్బవరంలో క్యూలో నిల్చున్న ఓటర్లు